
జగదీశ్వర్ చిత్రపటం వద్ద సంతాపం తెలుపుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షులు

## జగదీశ్‌కు బీఆర్ఎస్ మండల అధ్యక్షుల నివాళి

ములుగు రూరల్, జూన్ 19 : ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ ఇటీవల మృతిచెందగా సోమవారం 9వ రోజు కార్యక్రమాన్ని బీఆర్ఎస్ మండ అధ్యక్షులు నిర్వహించారు. జగదీశ్వర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ములుగు మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్ మాట్లాడుతూ జగదీశ్వర్ ఆశయాలకు అనుగుణంగా మండల పార్టీ అధ్యక్షులుగా క్రియాశీలకంగా పనిచేస్తామన్నారు. చివరి శ్వాస వరకు పార్టీ అభివృద్ధికి పాటుపడిన ఆయనను ఆదర్శంగా తీసుకొని రాబోయే ఎన్నికల్లో ములుగు గడ్డపై గులాబీ జెండా ఎగురవేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు సునీల్‌కుమార్, లక్ష్మీనారాయణ, రమణా రెడ్డి, సాయిబాబా, మల్లయ్య, వేణు, సూరయ్య, సమ్మయ్య, రాంబాబు, రామకృష్ణా రెడ్డిలు పాల్గొన్నారు. అలాగే 9వ రోజు కార్యక్రమానికి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డితో పాటు రెడ్‌కో చైర్మన్ ఏరువ సతీశ్‌రెడ్డి, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ప్రజాప్రతినిధులు హాజరై జగదీశ్వర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## 11 మంది వాహనదారులకు ఫైన్

పోచమ్మమైదాన్, జూన్ 19: వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 11 మందికి వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి సోమవారం రూ.12,500 జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సీఐ బాబులాల్ తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 10 మందికి రూ.19,600 జరిమానా విధించారని పేర్కొన్నారు.

# ములుగు జిల్లాలో వరుస దొంగతనాలు

- అంతర్ రాష్ట్ర దొంగలేనని అనుమానం
- రెండు రోజుల వ్యవధిలో మూడు చోరీలు
- మల్లంపల్లి, జంగాలపల్లి వైన్స్‌ల్లో దొంగతనం
- పోలీసుల నిఘా కొరవడడం వల్లనేనంటున్న ప్రజలు

ములుగు, జూన్19 (నమస్తే తెలంగాణ) : ములుగు జిల్లా కేంద్రంతో పాటు మండల పరిధిలో నాలుగు రోజులుగా వరుస దొంగతనాలు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. జిల్లాకేంద్రంతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజల కంటి మీద కునుకులేకుండా చేయడంతో పాటు పోలీసులకు సవాలుగా మారుతుంది. ఈ దొంగతనాలకు పాల్పడేది అంతర్ రాష్ట్ర ముఠానే అని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 17న ములుగు జిల్లా కేంద్రంలో ఓ ఇంట్లో దొంగతనానికి యత్నించగా ఇంటి యజమానులు రాగానే దొంగలు పారిపోయిన విషయం మరువకముందే తాజాగా ఆదివారం రాత్రి సైతం దొంగతనానికి పాల్పడ్డారు. ములుగు మండలం మల్లంపల్లి వైన్స్‌తో పాటు జంగాలపల్లి వైన్స్‌లో సీసీ కెమెరాలను ధ్వంసం చేసి విలువైన మద్యం బాటిళ్లను ఎత్తుకెళ్లారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలాలకు చేరుకొని చోరీ జరిగిన తీరును పరిశీలించి క్లూస్ టీమ్‌తో ఆధారాలు సేకరించారు.


మల్లంపల్లి వైన్స్‌లో వేలిముద్రలు, ఆధారాలు సేకరిస్తున్న పోలీసులు

### రెండు రోజుల వ్యవధిలో మూడు దొంగతనాలు

జిల్లా కేంద్రంతో పాటు ములుగు మండల పరిసర ప్రాంతాల్లో రెండు రోజుల వ్యవధిలోనే మూడు దొంగతనాలు జరిగాయి. ఈ దొంగ తనాలన్నీ ఒకే రీతిలో జరిగాయి. దొంగలు తమ ఉనికి తెలియకుండ ఉండేందుకు సీసీ కెమెరాలు ధ్వంసం చేసి హార్డ్ డిస్క్‌లను వెంట తీసుకెళ్తున్నారు. ములుగులో జరిగిన దొంగతనంలో హార్డ్ డిస్క్‌ను వెంట తీసుకెళ్తుండగా ఇంటి యజమానిని చూసి అక్కడే వదిలి వెళ్లారు. ఆదివారం రాత్రి జంగాలపల్లి మద్యం షాపు పైకప్పు రేకులు తొలగించి రూ.1.70 లక్షల విలువైన మద్యంతో పాటు సీసీ కెమెరాల హార్డ్ డిస్క్ ఎత్తుకెళ్లారు. మల్లంపల్లి మద్యం షాపులో సైతం దొంగలు ఇదే రీతిలో వ్యవహరించి వేలాది రూపాయాల మద్యం బాటిళ్లు చోరీ చేశారు. సీసీ కెమెరాల హార్డ్ డిస్క్ దొరకకపోవడంతో వెళ్లిపోయారు. కాగా, ఇదే షాపులో రెండు నెలల క్రితం దొంగతనం జరుగగా ఇప్పటి వరకు పోలీసులు దొంగలను గుర్తించలేదు. దొంగలు టార్గెట్ చేసిన షాపులు, ఇండ్లు రాత్రింబవళ్లు నిత్యం రద్దీగా ఉండే జాతీయ రహదారిపై ఉండటం విశేషం. రాత్రి పూట పోలీసుల నిఘా కొరవడిన కారణంగానే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.


కార్యకర్తలు, నేతలతో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య

## పార్టీని దెబ్బ తీసేందుకు తప్పుడు ప్రచారం

**రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు బుచ్చయ్య**

కన్నాయిగూడెం, జూన్ 19 : మండలంలో బీఆర్ఎస్ పార్టీని దెబ్బతీసేందుకు అబద్దపు ప్రచారం చేస్తున్నారని, దానిని తిప్పికొట్టాలని రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య కార్యకర్తలకకు పిలుపునిచ్చారు. సోమవారం పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సింగారం, ఏటూరు గ్రామాల కార్యకర్తల ప్రత్యేక సమావేశానికి బుచ్చయ్య హాజరై మాట్లాడారు. ఆయా గ్రామాల్లోని కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరినట్లు ఎమ్మెల్యే సీతక్క తప్పుడు ప్రచారం చేయడాన్ని ఆయన ఖండించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రలోభాలకు లొంగరని నిరూపించారన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి ప్రజలు బీఆర్ఎస్ వైపు ఉండడాన్ని చూసి కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. సమావేశానికి పెద్దఎత్తున్న హాజరుకావడంతో సంతోషం వ్యక్తం చేస్తూ అందరూ కలిసికట్టుగా ఉండాలని సూచించారు. సమావేశంలో పార్టీ మండల ప్రధానకార్యదర్శి పూజారి సత్యనారాయణ, గ్రామ అధ్యక్షుడు నరేందర్, సీనియర్ నాయకులు కావిరి చిన్నికృష్ణ, మంచాల లక్ష్మీనారాయణ, ఆకుల నారాయణ, పల్లా శ్రీను, బండి రవీందర్, సర్పంచ్ సాగర్, కార్యకర్తలు పల్లా శంకరయ్య, మడప ముత్తయ్య, గడ్డం నర్సింహ్మయ్య, రాజేందర్, గంగాధర్, దేపాక సూరిబాబు, శివాజీ, సమ్మయ్య, నరేశ్, సంతోష్, నారాయణ, నర్సింహారావు, నాగరాజు, చిట్యాల సాయికిరణ్, రాంబాబు పాల్గొన్నారు.

## వాటర్ బాటిల్ త్వరగా ఇవ్వాలన్నందుకు..

**యువకుడిపై వైన్స్‌షాప్ యజమానుల దాడి**

సుబేదారి, జూన్ 19: మద్యం కొనేందుకు వచ్చిన యువకుడిపై వైన్స్‌షాప్ యజమానులు దాడి చేసిన సంఘటన హనుమకొండ హంటరోడ్డులో ఆదివారం జరిగింది. బాధితుడి కథనం ప్రకారం.. హనుమకొండ శ్రీనగర్‌కాలనీకి చెందిన పెరికేటి సాకేత్, మిత్ర కలిసి ఆదివారం హంటర్‌రోడ్డులోని వెంకటేశ్వర వైన్స్ షాప్ వద్దకు వచ్చి మద్యం బాటిల్ కొనుగోలు చేశారు. వాటర్ బాటిల్ కూడా కొనగా ఇవ్వడంలో ఆలస్యం కాగా ప్రశ్నించినందుకు వైన్స్‌షాప్ లోని యాజమానులు ఇద్దరు దూషిస్తూ కర్రలతో దాడిచేశారు. దీంతో సాకేత్ తల, కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. ఆపేందుకు ప్రయత్నించిన స్నేహితులపై కూడా దాడి చేశారు. వారిని స్నేహితులు ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. ఈమేరకు సోమవారం కుటుంబ సభ్యులతో కలిసి బాధితుడు సుబేదారి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై సీసీ కెమెరాల ద్వారా విచారణ చేస్తున్నామని సీఐ షుకూర్ తెలిపారు.


దాడిలో గాయపడిన యువకుడు

## పోస్టుల భర్తీకి దరఖాస్తులు

భూపాలపల్లి రూరల్, జూన్ 19: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలల్లో అధ్యాపకుల పోస్టులను తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కో-ఆర్డినేటర్ గోల్కొండ భిక్షపతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చిట్యాల, దామరకుంట గురుకుల కళాశాలల్లో తెలుగు, ఇంగ్లిష్, గణితం, భౌతిక, రసాయన శాస్త్రం, చిట్యాల, దామరకుంట గురుకుల పాఠశాలల్లో తెలుగు, హిందీ, ఇంగ్లిష్, గణితం, సామాన్యశాస్త్రం, సాంఘికశాస్త్రం, పీఈటీ, పీడీ, హెచ్‌ఎస్‌లు ఖాళీగా ఉన్నాయన్నారు. డిగ్రీ, పీజీ, బీఎడ్ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులన్నారు. అనుభవం, ఇంగ్లిష్ మీడియంలో బోధించగలిన వారికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు చిట్యాల, దామరకుంట గురుకుల పాఠశాల, కళాశాలల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వరంగల్ రీజినల్ కో-ఆర్డినేటర్ విద్యారాణి సమక్షంలో జూన్ 23న హన్మకొండ జిల్లా మడికొండ తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఉదయం 9 గంటల నుంచి డెమో తరగతులు, ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## నేడు టేకుమట్లలో విద్యా దినోత్సవం

**జిల్లా విద్యాశాఖ అధికారి రాంకుమార్**

భూపాలపల్లి రూరల్, జూన్ 19: టేకుమట్ల కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో నేడు (మంగళవారం) ఉదయం 10 గంటలకు దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు డీఈవో ఎన్ రాంకుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావం నుంచి విద్యాశాఖలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల నివేదిక సమర్పించడం, ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులు, సీఆర్పీలు, ఐఈఆర్పీలు, పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సన్మానించనున్నట్లు తెలిపారు. వీటితో పాటు జిల్లా స్థాయి కృత్యమేళా, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, విద్యాభిమానులు హాజరుకావాలని ఆయన కోరారు.

## డిగ్రీ సెమిస్టర్ పరీక్షల్లో 18 మంది మాల్‌ప్రాక్టీస్

హనుమకొండ చౌరస్తా, జూన్ 19: కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలో సోమవారం జరిగిన డిగ్రీ సెమిస్టర్ పరీక్షల్లో 18మంది మాల్‌ప్రాక్టీస్ కింద బుక్ చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి ఎ.నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నుంచి 11మంది, మరిపెడ ఆర్‌జేఆర్‌ఎం డిగ్రీ కాలేజీ, తొర్రూర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, తొర్రూర్ సమతా డిగ్రీ కాలేజీ, ఖమ్మం ప్రియదర్శిని డిగ్రీ కాలేజీ, చెర్ల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఒక్కరి చొప్పున, భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఇద్దరు ఉన్నట్లు వివరంచారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**HOUSE FOR SALE**

★GWMC అప్రూవ్డ్ లే-అవుట్ చింతగట్టు హన్మకొండలో విల్లా ప్లాట్లు 4-BHK డూప్లెక్స్ హౌజ్స్, 3-BHK ఇండిపెండెంట్ హౌజింగ్ ప్రాజెక్ట్‌లో బుకింగ్ ప్రారంభమైనది. సంప్ర: సోమేశ్వర్. సెల్: 8317534874. NTW-854

**కుడా లే-అవుట్ ప్లాట్లు అమ్మబడును**

★GWMC పరిధి న్యూవెంచర్ చింతగట్టు, హన్మకొండ. LP No. 414/LO/3006/2023, ఆఫీస్: సుబేదారి, హన్మకొండ. సంప్రదించండి: T. స్వామి. సెల్: 9618331226. NTW-857

**CHANGE OF NAME**

★I, Nagaiah Godishala S/o. Uppalaiah Aged 39 Years, Occ: Teacher, Peddamupparam Village, Danthalapally Mandal, Mahabubabad District of Telangana State - 506324., have Changed/ Corrected my name from NAGAIAH GODISHALA to GODISHALA NAGESH for all my records purposes. NT-2511

**WANTED**

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం 16k to 18k ఏజెంట్ కమీషన్ 3k, Ph: 9640258899, 9640468899. NT-307988

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
| --- | --- |
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565